

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## నిబంధనలకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



**వికారాబాద్, డిసెంబర్ 6, ప్రభాతవార్త** :జిల్లాలోనిర్వహిస్తున్నగ్రామపంచాయతీ ఎన్నికల ఎ ప్రవర్తన నియామవాళికి అనుగుణంగానిర్వహించాలనిజిల్లాకలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. జిల్లాలో బహుళదశల గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంలో, ము నుపటి దశల్లో పోలింగ్ పూర్తయినప్పటికీ వెంటనే ఎన్నికల నియమ నిబంధనలు పూర్తి కావని జిల్లా కలెక్టర్‌ప్రతీక్‌జైన్ తెలిపారు. జిల్లాలో మూడుదశలుగా నిర్వహిస్తున్న గ్రామపంచాయతీలో ఎన్నికలకు సంబంధించి చివరి దశ పూర్తయ్యే వరకు ఎన్నికల ప్రవర్తన నియామవళి వర్తిస్తుందని ఆయన తెలిపారు. జిల్లాలోని సంబంధిత గ్రామీణ ప్రాంతాల పరోక్ష ఎన్నికలు పూర్తయిన తర్వాత మాత్రమే ఎన్నికల ప్రవర్తన నియామవలి అమలులో ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళివర్తించే విధంగా అభ్యర్థులు, రిటర్నింగ్ అధికారులు జాగ్రత్త వహించాలని కలెక్టర్ తెలిపారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు



**మేడ్చల్‌జిల్లా ప్రతినిధి, డిసెంబరు 6, ప్రభాతవార్త**

భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లాఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా ఎస్సీ అభివృద్ధిఅధికారిజి.వినోద్‌కుమార్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాఅధికారి వినోద్‌కుమార్‌తో పాటు జిల్లా అధికారులు పద్మజ, గోపిచంద్, రవీందర్, హఫీజ్,సంతోష్‌కుమార్ పలువురు పాల్గొని అంబేద్కర్‌కునివాళులు అర్పించారు.కలెక్టరేట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డ్ వ్యవస్థ పోలీసు శాఖలో అంతర్భాగం

### జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



మెమెంటోలు అందజేస్తున్న ఎస్పీ స్నేహామెహ్రా

**వికారాబాద్,డిసెంబర్6, ప్రభాతవార్త** : హోంగార్డు వ్యవస్థ పోలీసుశాఖలో ముఖ్యమైన అంతార్భగమని జిల్లా ఎస్పీ స్నేహామెహ్రా అన్నారు. శనివారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో 63వ హోంగార్డ్స్ రైసింగ్ డే వేడుకల ఎ జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా 1946 డిసెంబర్ 6న స్వచ్ఛందంగా ప్రారంభమైన హోంగార్డ్ వ్యవస్థ నేడు పోలీసు శాఖలో ఒక ముఖ్యమైన అంతర్భాగంగా మారిందని కొనియాడారు. అత్యవసర పరిస్థితులలో, ప్రకృతి విపత్తుల సమయంలో, శాంతిభద్రతల పరిరక్షణలో పట్టణ ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖకు హోంగార్డ్ అధికారులు అదనపు బలంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. హోంగార్డుల నిబద్ధత, క్రమశిక్షణ పోలీసు శాఖకు గర్వకారణమని తెలిపారు. హోంగార్డుల సంక్షేమం కోసం తీసుకున్న చర్యల ఎ గుర్తు చేశారు. హోంగార్డ్ సిబ్బంది యొక్క రోజువారీ వేతనాన్ని రూ.921 నుండి వెయ్యి రూపాయల కి, పరేడ్ అలవెన్స్ లను రూ.100 నుండి రూ.200 లకి పెంచడం జరిగిందన్నారు. జిల్లాలో విధి నిర్వహణలో మరణించిన కృష్ణ, వెంకట్ రెడ్డి ఇద్దరు హోంగార్డ్ కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. హోంగార్డ్ వ్యవస్థ యొక్క క్షేమం, వారి సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, జిల్లాలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ, అంకితభావం, క్రమశిక్షణ కనబరిచిన పలువురు హోంగార్డ్ సిబ్బందికి ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేసి వారిని అభినందించారు. అనంతరం జిల్లా ఎస్పీ హోంగార్డ్స్ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, వికారాబాద్ డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డిఎస్‌పి వీరేష్, వివిధ పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు, ఆర్‌ఐలు, హోం గార్డ్స్ జిల్లా ప్రెసిడెంట్ సుధాకర్, తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ ఆర్గనైజ్ సెక్రెటరీ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం



అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**పెద్దేముల్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** రైతులు పండించిన ధాన్యాన్ని ప్రతి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. శనివారం పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లింగ్యానాయక్ మాట్లాడుతూ తనిఖీలో భాగంగా సెంటర్‌కు వచ్చిన ధాన్యమును రైతుల నుంచి కొనుగోలు చేసి టాకింగ్ చేసిన విధంగా రైసుమిల్లులకు వరి ధాన్యాన్ని వెంటనే పంపవలసిందిగా సెంటర్ ఇంచార్జ్‌లకు ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా కావలసిన గోనే సంచులను, లారీలను అందుబాటులో ఉంచడంజరిగిందని తెలిపారు. రైతులు కూడా కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని జిల్లా యంత్రాంగం అందరు అందుబాటులో ఉండాలని సంబందిత అధికారులకు సూచించారు. డిఎంసిఎస్ మురళిక్రిష్ణ, డిఎస్‌ఓ సుదర్శన్ పాల్గొన్నారు.

## బిజెవైఎం, హిందుత్వ సంఘాల ఆందోళన



**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:**

పోచారం మున్సిపల్ దివ్యానగర్‌లోని నల్ల మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల వద్ద బీజేవైఎం జిల్లా నాయకులతో పాటు వివిధ సంఘాల ప్రతినిధులు శనివారం కళాశాల తీరుపట్ల నిరసన వ్యక్తం చేశారు. ఇటీవల అయ్యప్ప మాల వేసుకున్న ఇంజినీరింగ్ విద్యార్థి ఒకరిని కళాశాల యాజమాన్యం బలవంతంగా దుస్తులను మార్పించి సివిల్ దుస్తులు వేయించడాన్ని నిరసిస్తూ బీజేవైఎంతో పాటు పలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కళాశాల గేటు ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థి పట్ల యాజమాన్యం వ్యవహారించిన తీరుపై మేడ్చల్ జిల్లా బీజేవైయం అధ్యక్షుడు పవన్‌రెడ్డి ఆధ్వర్యంలో కళాశాలను ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహారించిన కళాశాల సిబ్బందిపై యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళన తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకోవడంతో బీజేవైం చేపట్టిన ఆందోళనకు తలొగ్గి ప్రిన్సిపాల్ రమేశ్‌ను పిలిపించి అయ్యప్ప స్వాముల ముందు బహిరంగ క్షమాపణ చెప్పడంతో గొడవ సద్దుమణిగింది. హిందూ వ్యతిరేక కార్యక్రమాలకు పలుపడకుండా చూసుకుంటామని అయ్యప్ప స్వామి మాల వేసుకున్న విద్యార్థులను కాలేజీలోకి అనుమతి ఇస్తామని యాజమాన్యం తెలిపిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేవైఎం రాష్ట్ర స్టడీ సర్కిల్ కన్వీనర్ కె. రాము యాదవ్, జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు పవన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి, మున్సిపల్ నాయకులుగొంగళ్ల బాలేశ్ కురుమ, హిందూ జేఏసీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గీతారం, జిల్లా జనరల్ సెక్రటరీ గోస శ్రీనివాస్, కార్యదర్శి గోపాల్‌రెడ్డి, ఘట్‌కేసర్ మండల పార్టీ అధ్యక్షుడు బస్వరాజ్ గౌడ్, పీర్జాదీగూడ కార్పోరేషన్ ఈస్ట్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, బీజేపీ, విహెచ్‌పీ, భజరంగ్‌దళ్, ఏబీవీపీ హిందుత్వ సంఘాలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోల్ మోడల్‌గా ఫ్యూచర్‌సిటీ గ్లోబల్ సదస్సు

**తెలంగాణ బ్రాండ్ విశ్వవ్యాప్తం కావాలి**
**అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ పోటీ**
**గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి**



గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో సమావేశం నిర్వహించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి.

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్6 ప్రభాతవార్త** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ నెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ ప్రపంచంలోనే రోల్ మోడల్‌గా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌర సంబంధ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపరిశీలించారు. అనంతరం అధికారులతో న మీక్షించారు. ఈనందర్భంగామీడియాతో మాట్లాడారు.

ఈ సమ్మిట్‌కు దేశ విదేశాల నుంచి అనేక రంగాల్లో విశేష గుర్తింపు పొందిన దిగ్గజాలను ఆహ్వానించడం జరిగిందన్నారు. గడచిన రెండు సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోపాటు 2037 విజన్, 2047 విజన్ ఈ రెండు సెక్టార్లకు సంబంధించిన ప్రభుత్వ లక్ష్యాలు, ఆలోచనలను ఈ సమ్మిట్‌లో వివరించబోతున్నామని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందని, గడువులోగా పూర్తి స్థాయి ఏర్పాట్లకు ముమ్మర చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.తెలంగాణ ప్రగతి దేశంలో ఉన్న రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలో అభివృద్ధి చెందిన పోటీపడే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ 2047విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని సూచించారు.

2035 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా వృద్ధి సాధించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల లక్ష్యం సాధించాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. సమ్మిట్ పై ఇండిగో విమానాలరద్దుప్రభావం ఏమాత్రం చూపదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిపై ఎప్పటికప్పుడు వచ్చే అతిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరిశీస్తున్నారని చెప్పారు.

మంత్రి వెంట ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక, ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ బరిలో నిలిచేవారు జాగ్రత్త ....!

**ఇది పదివి కాదుఅప్పుల ఉబి..రాజకీయ మోజులో జీవితాలు అతలాకుతలం..**





.. గ్రామపంచాయతీలో నామినేషన్ల స్వీకరణ కోసం చేసిన ఏర్పాట్ల దృశ్యం

**పరిగి డిసెంబర్ 6 ప్రభాతవార్త** :

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పరిగి మండలం స్థాయి గ్రామాలలో 32 గ్రామపంచాయతీలో వివిధ పార్టీల నాయకులు జోరుగా నామినేషన్లు వేయడం జరుగుతుంది.గత ప్రభుత్వంలో 32 గ్రామపంచాయతీలో గాను 26 గ్రామపంచాయతీలు టిఆర్ఎస్ ప్రభుత్వం కైవాసం చేసుకుంది. కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక మాజీ సర్పంచులు బిల్లులు రాక అప్పుల పాలై గ్రామాలను విడిచి పట్టణ ప్రాంతాలకువెళ్లి జీవనోపాధి చేసుకోవడం జరుగుతుంది. అభ్యర్థులు ఓటుకు నోటు మానుకోండి... గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వివిధ గ్రామాల్లో సర్పంచ్ గా పోటీ చేస్తున్నటువంటి అభ్యర్థులు మద్యం. డబ్బులు ఇతర సామాగ్రి పంచకుండా నీతి నిజాయితీతో గెలవడానికి ప్రయత్నించాలి ఓటర్లు మద్యం డబ్బులు తీసుకోకుండా నీటిగా నిజాయితీగా పనిచేసే వ్యక్తులను ఎన్నుకోవాలి. పదవి ఒకరిది పెత్తనం ఒకరిది వివిధ గ్రామాల్లో ఎస్సీ ఎస్సీ బిసి వర్గాలకు రిజర్వేషన్ కల్పిస్తే తెర వెనక ఉండే అగ్ర కులాలవారు పెత్తనం చూపిస్తారు. మహిళా రిజర్వేషన్లు వచ్చిన చోటా మహిళలు సర్పంచ్‌గా ఉంటే వారి భర్తలది పెత్తనం చాలా ఇస్తారు .

2006 సర్పంచ్ ఎలక్షన్లలో మార్పు రావాలి ఇప్పుడు జరగబోయే ఎలక్షన్లలో యువతను చదువుకున్న వ్యక్తులను ఎన్నుకోవాలి ఇలాగ చేస్తే జిల్లాలు. మండలాలు. గ్రామాలు. రాష్ట్రాలు. అభివృద్ధి

### ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలు సహకరించాలి

..పెద్దేముల్ ఎస్ఐ శంకర్

**పెద్దేముల్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని పెద్దేముల్ ఎస్ఐ శంకర్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా ఎస్పి స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు మండలంలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఇప్పటి వరకు 53 కేసుల్లో 130 మందిని బైండోవర్ చేయడం జరిగిందని అన్నారు.ఎలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరగకుండ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసున్నట్లు చెప్పారు.

### 'కీప్ ఇట్ అప్ మనోహర్'.. ఏకగ్రీవాలపై సిఎం, మినిస్టర్ అభినందనలు

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లాప్రతినిధి** :ఏకగ్రీవాలలోతెలంగాణలోనే తాండూరునియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలిపిన ఎమ్మెల్యే బీ.మనోహర్‌రెడ్డిని ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అభినందించారు. తాండూరు సెగ్మెంట్‌లో నాలుగు మండలాలు, 149 గ్రామపంచాయతీలు ఉన్నాయి.వాటిలో25గ్రామపంచాయతీలకుసర్పంచ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. దీనివెనక ఎమ్మెల్యే కృషిని అధిష్టానం గుర్తించింది. శుక్రవారం సీఎం, మంత్రి నేరుగా ఎమ్మెల్యేకు ఫోన్ చేసి 'కీప్ ఇట్ అప్ మనోహర్' అన్నారు. ఇన్ని పంచాయతీలను ఏకగ్రీవం చేయడంఎలాసాధ్యమని వారు అడిగినట్లు సమాచారం ప్రభుత్వ సంక్షేవ కార్యక్రమాలు,అభివృద్ధిపనులే ప్రధాన కారణమని ఎమ్మెల్యే సమాధానం ఇచ్చినట్లు పార్టీవర్గాలు తెలిపాయి. అంతేకాకుండా రెండేళ్లలోనే ప్రజల్లో విశ్వాసం కల్గించేలా రూ.55 కోట్లతో తాండూరు నుంచి హైదరాబాద్ ప్రధాన రోడ్డు నిర్మాణం, గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు, పేదలకు ఉచిత విద్యుత్, అంతర్గత రోడ్లు, లింక్ రోడ్ల నిర్మాణం వేగమంతం కావడం వంటి పనుల వల్ల ప్రజలకు నమ్మకం కుదిరిందని వారికి ఫోన్‌లో ఎమ్మెల్యే వివరించినట్లు తెలిసింది. అందుకు వారు ఎమ్మెల్యేను అభినందించడమే కాకుండా కొత్త పంచాయతీలకు సరిపడా నిధులు ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు. అభివృద్ధిలో రాజీలేకుండా పని చేయాలని సూచించారు.

## ఆవిష్కరణకు సిద్ధమైన తెలంగాణ తల్లి విగ్రహం



మేడ్చల్‌జిల్లా కలెక్టరేట్‌వద్ద ఆ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించటానికి సిద్ధం చేస్తున్న దృశ్యం

**..ఈ నెల 9వ తేదీన ఆవిష్కరించే అవకాశం..?.**
**.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కలెక్టరేట్ భవనాలు ప్రారంభంఈ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 6, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ వద్ద ఆ ప్రాంగణంలోనే తెలంగాణ తల్లి విగ్రహంను ఆవిష్కరించటానికి సిద్ధం అవుతుంది. మేడ్చల్-మల్కాజ్‌గిరిజిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో కార్యాలయం ఆవరణంముందు భాగంలోనే అందరికి ఎదురుగానే కనిపించే విధంగా దిమ్మెను నిర్మించి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేశారు. ఆ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించటానికి అంతా సిద్ధం అవుతుంది. అయితే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్‌ల వద్ద తెలంగాణతల్లి విగ్రహాలు ఏర్పాటు చేస్తుండటంతో భాగంగానే మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద కూడ తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తూ ఆవిష్కరణకు సంబంధిత అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఏర్పాటుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తుంది. ఈ నెల 9వ తేదీన మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం జరుగనున్నట్లు సమాచారం. ఇప్పటికే తెలంగాణ తల్లి విగ్రహం కలెక్టరేట్‌కు చేరుకుని దిమ్మెపై పెట్టి ఆవిష్కరించటానికి సిద్ధం చేస్తున్నారు. ఈ నెల 9వ తేదీన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని అధికార వర్గాల ద్వార విశ్వసనీయ సమాచారం.అయితేబిఆర్ఎస్‌ప్రభుత్వంలో జిల్లాకలెక్టరేట్ భవనసముదాయం నిర్మాణం జరిగి ప్రారంభించుకోగా, ఇక ఈ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కలెక్టరేట్ ప్రాంగణంలోనే తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పవచ్చు. ఇక కలెక్టరేట్ వద్ద ఆవిష్కరించనున్న తెలంగాణ తల్లి విగ్రహంపైనే అందరి దృష్టి పడనుందని చెప్పవచ్చు.



## ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

**ఎద్దేముల్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ భాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్నివిధాలుగా సన్నద్ధం కావాలని అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన రిటర్నింగ్ అధికారుల శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను‌ఏర్పరుచుకోవాలని అన్నారు. ఎలాంటి వివాదాలకు,తప్పిదాలకు తావులేకుండా నిబంధనలనుతు,చ తప్పకుండా పాటిస్తు ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని సూచించారు. ఉపసర్పంచ్ ఎన్నికకు తగినంతకోరంఉందాలేదాఅన్నది పరిశీలించుకోవాలని అన్నారు.బ్యాలెట్ పత్రాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని, పోటిలో ఉన్న అభ్యర్థుల పేర్లు వారికి కేటాయించిన గుర్తులతో పాటు నోటా సింబల్‌ను తప్పనిసరి చూసుకోవాలని అన్నారు. ఎలాంటిగందరగోళానికితావులేకుండా సజావుగా ఎన్నికల నిర్వహణ భాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు. శిక్షణతరగతుల్లోతాండూరుసబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్,ఆర్ఓలు,సహాయఆర్ఓలు సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## ఈశ్వర్ మరణానికి ముఖ్యమంత్రే కారణం : శుభప్రద్ పటేల్



**వికారాబాద్,డిసెంబర్6,ప్రభాతవార్త:** బీసీలకు 42 శాతం రిజర్వేష న్లు ఇస్తామని ప్రకటించి వాటిని అమలు చేయలేని అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ఓ అమాయక బిసి యువకుడు సాయి ఈశ్వర చారి ప్రాణాల ఎ బలి తీసుకుందని వికారాబాద్ బిసి జెఎసి నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు. శనివారం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్దఅమరుడు సాయిఈశ్వర చారి మృతికి బిసి నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బిసి కమీషన్ మాజీ సభ్యులు ఎన్.శుభప్రథ్ పటేల్ మాట్లాడుతూ, బీసీ లు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను కల్పించాలని కోరుతున్నారని, మేమంతో -మాకంతా అనే నినాదంతో ఉన్నారని, మీరు చేసిన కుల గణనలో కూడా బీసీ లు 56 శాతం పైగా ఉంటే ఏ ప్రాతిపదికన 42 శాతం రిజర్వేష న్లు ప్రకటించారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 42 శాతం ఆశ చూపి నేడు పంచాయతీ ఎన్నికలలో17శాతంరిజర్వేష న్లు కూడాఅమలుపరచలేదని,సీఎంస్వంత నియోజకవర్గంలో11,13 శాతం రిజర్వేష న్లు కూడా ఇవ్వ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.సాయి ఈశ్వర చారి మరణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ లు కారణం అని, వారి పైన కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.బీసీలు అందరూతెలంగాణ ఉద్యమ తరహాలో పోరాటంచ ేసిస్థానికసంస్థలల్లో,విద్యా, ఉద్యోగాల్లో, చట్టసభలలో కూడా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు వచ్చేవరకు పోరాటంచేయడం జరుగు తుందని,కేంద్రరాష్ట్రప్రభుత్వాలమెడలువంచిరిజర్వేషన్లు సాధించుక ుంటామ ఆయన పేర్కొన్నారు.బిసి జేఏసీ నాయకులు జిల్లా గ్రంథాలయసంస్థ మాజీఅధ్యక్షులు గుడిసెలక్ష్మణ్, తెలంగాణ జేఏసీజిల్లా మాజీచైర్మన్‌కే.శ్రీనివాస్, నాయకులుయాదగిరియాదవ్, బిఆర్‌శేఖర్,లక్ష్మణ్‌రావు,గోపాల్, రాజశేఖర్, కోడిలక్ష్మణ్, గంగూలు యాదవ్,సురేష్‌గౌడ్, లాలయ్య,విజందర్ గౌడ్ పాల్గొన్నారు.

## గుండెపోటుతో బిఆర్ఎస్ సీనియర్ నేత మృతి

**మొయినాబాద్, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** మొయినాబాద్ మున్సిపాలిటీలోని పెద్దమంగళారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మంగలి జంగయ్య (49) శనివారం సాయంత్రం హఠాత్తుగా గుండె పోటుతో మరణించారు, ఆయన మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి, విషయం తెలిసినవెంటనే మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి మృతదేహన్ని సందర్శించి శోకసంద్రములో ఉన్న కుటుంబాన్ని పరామర్శించి, బౌతిక కాయానికి నివాళులర్పించారు, వారి భార్యకు ధైర్యం చెప్పారు, జంగయ్య హఠాన్మరణం పట్ల మండలంలోని పలువురు బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు, ఈ కార్యాక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి ఆనంతరెడ్డి, మండల అధ్యక్షులు దారెడ్డి వెంకట్‌రెడ్డి, మాజి సర్పంచ్ కొట్ల నరోత్తంరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు శాబాద్ ప్రవీణ్, పుసల పరమేష్, పాల్గొన్నారు.

## డీ లిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం



అభివాదం చేస్తున్న జనతా కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సైఫాబాద్, డిసెంబరు 6 ప్రభాతవార్త:** బిజెపి కుల, మతాలతో ప్రజలను మభ్యపెడుతూ అన్ని విధాలుగా మోసం చేస్తున్నాయని తెలంగాణ జనతా కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బి. సురేందర్, కన్వీనర్ రవీందర్‌నాయక్, ప్రధాన కార్యదర్శి అశోక్‌కుమార్ ఆరోపించారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 11న న్యూ బోయినపల్లిలో జనతా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయాన్ని పార్టీ జాతీయ అధ్యక్షుడు మహతాబ్‌రాయ్ ప్రారంభిస్తారని, జనతా కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారించే విధంగా పోరాటాలు చేస్తుందని వారు తెలిపారు. రాబోయే అన్ని ఎన్నికల్లో తమ పార్టీ పోటిచేస్తుందని, త్వరలో రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేసి ప్రకటిస్తామని, పార్టీలో యువతకు, మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిందని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని ఆరోపించారు. డీ లిమిటేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు తీవ్రంగా అన్యాయం జరగబోతుందని, ఇందులో కుట్ర దాగి ఉందని, డీ లిమిటేషన్ జరిగితే ఉత్తరాది రాష్ట్రాలదే పైచెయ్యి అవుతుందని దీన్ని అన్ని రాష్ట్రాలు గమనించాలని వారు సూచించారు. ఉచిత పథకాలతో ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందుతున్నాయని వారు ఆరోపించారు. త్వరలోనే భవిషత్తు కార్యాచరణను ప్రకటిస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు దీపక్‌శర్మ, కార్యనిర్వాహక అధ్యక్షుడు గడ్డం అభి, కార్యదర్శి కె.శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు తస్వీర్ పాల్గొన్నారు.

## నేటి బిజెపి మహాధర్నాను విజయవంతం చేయాలి

**బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.గౌతంరావు**


ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న బీజేపీ రాష్ట్ర నాయకులు

**ముషీరాబాద్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమయిందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. గౌతం రావు ఆరోపించారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఆదివారం జరగబోయే ధర్నా ఏర్పాట్లను ఆయన మాజీ మేయర్ బండా కార్తికారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు సుభాష్, మహంకాళి జిల్లా అధ్యక్షులు గుండగోని భరత్‌గౌడ్, సెంట్రల్ బీజేపీ అధ్యక్షులు లంకెల దీపక్‌రెడ్డి, ముషీరాబాద్ బీజేపీ కన్వీనర్ ఎం.రమేష్ రాం, బీజేపీ నేతలు జైపాల్‌రెడ్డి, పార్థసారధి, మేకల సారంగపాణి తదితరులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా గౌతంరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినా ఇచ్చిన హామీలు అమలుచేయకుండా ప్రజా పాలన పేరుతో విజయోత్సవాలు నిర్వహించటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేయటాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ప్రజా వంచన పేరుతో బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించబోయే మహాధర్నాలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### సెంట్రల్ అల్లాపూర్ సంక్షేమ సంఘం ఎన్నికలు నిర్వహించాలి

**యూసుఫ్‌గూడ, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సెంట్రల్ అల్లాపూర్ బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్షుని పదవీ కాలం పూర్తయ్యి సంవత్సరం కావస్తున్నా ఇప్పటి వరకు ఎన్నికలు నిర్వహించలేదని స్థానికులు పేర్కొన్నారు. అధ్యక్షుని ఎన్నిక లేట్ కవాడంతో బస్తీలో అభివృద్ధి కుంటుపడుతుందని బస్తీ అభివృద్ధి కోసం తిరిగి ఎన్నికలు నిర్వహించాలని బస్తీ వాసులు కోరుతున్నారు. ఇందుకుగాను బస్తీలో ఈ నెల 7వ తేది ఆదివారం ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించుకుంటున్నామని బస్తీ వాసులందరూ పాల్గొని ఎన్నికల విషయమై తగిన నిర్ణయం తీసుకోవటం జరుగుతుందని పేర్కొన్నారు.

## బస్తీ అభివృద్ధికై కృషి చేయాలి

**ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్**


ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌ను కలిసిన వీరన్న గుట్ట నూతన బస్తీ కమిటీ నాయకులు

**హైదరాబాద్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** కాచిగూడ డివిజన్ వీరన్న గుట్ట బస్తీ అభివృద్ధికై కృషి చేయాలని అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సూచించారు. శనివారం వీరన్న గుట్ట నూతన బస్తీ కమిటీ ఏర్పాటు సందర్భంగా కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. కమిటీ నాయకులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ నూతన కమిటీ నాయకులు కే.రవికుమార్,సత్యనారాయణ, బి. నర్సింగ్ రావు, టి.వినోద్‌కుమార్, జి.విశేష్‌కుమార్, పి.గోవర్ధన్, ఎస్.దినేష్ బాబు, బి.సత్యవతి, ఉమాభాషాణి,అనసూయ పాల్గొన్నారు.

## బేగంబజార్ డిఈగా అన్నయ్య


టి.ఎస్.పి.డి.సి.ఎల్ బేగంబజార్ డి.ఈ అన్నయ్యను కలిసిన ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్

**బేగంబజార్,డిసెంబర్ 6ప్రభాతవార్త:** విద్యుత్‌శాఖ బేగంబజార్ డివిజనల్ ఇంజనీర్‌గా అన్నయ్యపదవి భాద్యతలు స్వీకరించారు.ఇక్కడ కొనసాగిన పర్వత్‌అలీ బదిలీ కావడంతో ఆయన స్థానంలోఅన్నయ్య డి.ఈ.గా వచ్చారు.పదవి భాద్యతలు స్వీకరించిన అన్నయ్యను గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మునుకుంట్ల ఆనంద్‌కుమార్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి బొకె అందచేశారు.డివిజనల్‌లోని విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకుగాను తన దృష్టికితీసుకు వస్తే పరిష్కరించనున్నట్లు తెలిపారు.ప్రజలకు మెరుగైన సేవలందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండీఎంఎస్ ఫలితాలలో విద్యార్థులకు న్యాయం చేయాలి

**డాక్టర్ వెంకటేష్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్‌ల విజ్ఞప్తి**

**ముషీరాబాద్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** అక్టోబర్ నెలలో జరిగిన ఎండీ ఎంఎస్ పరీక్ష ఫలితాలలో విద్యార్థులందరికీ న్యాయం చేయాలని కాళోజి నారాయణరావ్ యూనివర్సిటీ హెల్త్ సైన్సెస్‌లో పరీక్షలు రాసిన విద్యార్థులు డాక్టర్ వెంకటేష్ దుర్గన్, డాక్టర్ శ్రీనివాస్‌లు విజ్ఞప్తి చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అక్టోబర్‌లో జరిగిన పరీక్షలకు నవంబర్ 4కే ఫలితాలు విడుదల చేయటం, అందులో ఎక్కువ మంది విద్యార్థులు ఫెయిల్ కావటం, పాస్ అయిన వారు సైతం చాలా తక్కువ మార్కులతో పాస్ కావటం వంటి అంశాలను పరిశీలిస్తే పరీక్ష పేపర్స్ కరక్షన్‌లో అవకతవకలు జరిగినట్లు అనుమానంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పేపర్స్ ఎవరు కరక్షన్ చేశారో తెలియటం లేదని, 8 సంవత్సరాల అనుభవం ఉన్న ప్రొఫెసర్లకు పేపర్స్ రాలేదని, దీనివల్ల అనేక మంది ఎండి, ఎంఎస్ విద్యార్థులు తీవ్రంగా నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్స్‌లో తప్పకుండా రెండు కరక్షన్స్ చేయవలసి ఉండగా ఒక్కటే కరక్షన్ చేసి ఉంటారని, అందుకే ఈసారి ఫెయిల్ శాతం ఎక్కువగా ఉందని అన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ వెంకటేష్ కుమార్

50 శాతం అగ్రిగేషన్ వల్ల కూడా ఫెయిల్ శాతం ఎక్కువ ఉండవచ్చునని, యూనివర్సిటీలు చొరవ తీసుకుని 50శాతం అగ్రిగేషన్ తీసివేయాలని కోరారు. కరెక్షన్ సమయంలోనే అవకతవకలు జరిగాయి కాబట్టి, ప్రభుత్వం స్పందించి, రీవాల్యుయేషన్‌కై కోర్టు నుంచి అనుమతి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, అన్యాయమైన విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. త్వరలోనే మాకు జరిగిన అన్యాయంపై గవర్నర్‌ను, ముఖ్యమంత్రిని కలుస్తామని, తెలంగాణ ప్రభుత్వం మాకు న్యాయం చేస్తుందనే నమ్మకంతో, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ ముఖరం, డాక్టర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

### తెలుగు జాతి ఔన్నత్యానికి తోటకూర ప్రసాద్ కృషి


తోటకూర ప్రసాద్ ను సత్కరిస్తున్న సంస్కృతిరత్న ధర్మరావు, వంశీ రామరాజు

**చిక్కడపల్లి డిసెంబర్ 6 ప్రభాతవార్త :** సమీకృత అంతర్జాతీయ తెలుగుసాంస్కృతిక సారస్వత సంఘం, వంశీ ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో జన్మ భూమికి హితుడు, దేశ భక్తి తత్పరుడు డా.ప్రసాద్ తోటకూర ను శనివారం ఘనంగా సత్కరించే కార్యక్రమం నగరంలో బర్కత్ పుర కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సంస్కృతిరత్న డాక్టర్ కె.ధర్మ రావు, డాక్టర్ వంశీ రామరాజు తదితరులు పాల్గొని ప్రసంగించారు. తోటకూర ప్రసాద్ ప్రముఖ సాంస్కృతిక, సామాజిక సేవా తత్పరులు, అగ్ర ప్రపంచ,అమెరిక్క తెలుగు సంస్థ తానా పూర్వ అధ్యక్షులుగా తెలుగుజాతి ఔన్నత్యానికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. భారతదేశం ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల లో సాంస్కృతిక పర్యటన నిమిత్తం వచ్చిన సందర్భం గా, ఆయన అచంచలమైన మన దేశ భక్తి కి అంతర్జాతీయ సంస్థలు,మన దేశ త్రిరంగ చిహ్నా పూలహారంతో సత్కరించారు.

## సాయి ఈశ్వరాచారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం


ఈశ్వర చారి కుటుంబానికి 25 వేల నగదు అందజేస్తున్న ముమ్మారెడ్డి ప్రేమకుమార్

**కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** జగద్గిరిగుట్టలో 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం సాగుతున్న ఉద్యమంలో భాగంగా తన ప్రాణాలని అర్పించిన సాయి ఈశ్వరా చారి పార్థిక దేహానికి జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ రాధారం రాజలింగం, కూకట్‌పల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, కుత్బుల్లాపూర్ ఇంచార్జి నందగిరి సతీష్‌లు నివాళ్ళులు అర్పించారు. ఈ సందర్భంగా సాయి ఈశ్వర్ కుటుంబ సభ్యులను పరామర్శించి అమరవీరుని కుటుంబానికి మనోధైర్యం కల్పించి ఆర్థిక సహాయంగా ప్రేమ కుమార్ కుటుంబ సభ్యులకు రూ.25,000 ఆర్థిక సహాయం అందజేశారు. బీసీ హక్కుల కోసం పోరాడుతూ అమరుడైన సాయి ఈశ్వరా చారి త్యాగం వృథా కాకుండా ఉండేలా పార్టీ తరఫున న్యాయ పోరాటం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. సామాజిక న్యాయం కోసం, బీసీ వర్గాల హక్కుల సాధన కోసం ఒక యువ ఉద్యమకారుడు ప్రాణత్యాగం చేయడం ఎంతో బాధాకరమని, అలాంటి త్యాగాలు ప్రభుత్వాన్ని కదిలించేలా ప్రజా ఉద్యమాలు మరింత బలపడాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌ల్లికి చెందిన జనసేన నాయకులు దుర్గా ప్రసాద్, వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్, వీర గడ్డం తదితరులు నివాళులు అర్పించారు.

## శాంతావసంతా ట్రస్ట్ సాహిత్య సంగీత పురస్కారాలు

**నాంపల్లి, డిసెంబరు 6 ప్రభాతవార్త :** సాహిత్య సంగీత రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ముగ్గురికి పద్మభూషణ్ డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి నేతృత్వంలో శాంతావసంత ట్రస్టు సాహిత్య సంగీత పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు ప్రకటించారు. ఈమేరకు కార్యక్రమ ఆహ్వానపత్రికను ఆవిష్కరించి వివరాలు వెల్లడించారు. ప్రముఖ సాహితీవేత్త ఆచార్య బేతవోలు రామబ్రహ్మంకు డా. వరప్రసాద్‌రెడ్డి ఉత్తమ సాహితీవేత్త పురస్కారం, సుజనరంజని వ్యవస్థాపకుడు మహీధర్ సీతారామశర్మకు కోడూరు వెంకటరమణారెడ్డి తెలుగుభాషా సేవా పురస్కారం, ప్రముఖ వీణా విద్వాంసుడు వడలి ఫణినారాయణకు వసంతా వరప్రసాదరెడ్డి సంగీత పురస్కారం ప్రదానం చేయనున్నట్లు విశదీకరించారు. ఈ నెల 14 ఆదివారం ఉదయం 10గంటల నుండి బొగ్గులకుంట తిలక్‌రోడ్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళావేదికలో ఈ పురస్కార ప్రదానం జరుగుతుందని, పురస్కారం కింద ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం, శాలువాలో లబ్ధప్రతిష్టులను సత్కరించనున్నట్లు వివరించారు.

### అంబేద్కర్ ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలి : విశాల్‌సుధాం

**బేగంపేట డిశంబరు 6,ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు విశాల్‌సుధాం, సి.రాజేందర్‌లు అన్నారు.అంబేద్కర్ కు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.నివాళులు అర్పించిన వారిలో సలీం,చిరంజీవి,నసీరుద్దీన్ (అడ్డు),ఎం.కృష్ణ, సిద్దిఖ్ ఖాన్,పిఎల్ కృష్ణ,కరీమ్ తదితరులు ఉన్నారు.

### ఏడు వరాలుతో దివ్యాంగులకు పునర్జన్మ : సాయిబాబా

**ముషీరాబాద్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఏడు వరాలు (సప్త దీవెనలు) పేరుతో దివ్యాంగులకు పునర్జన్మ ఇచ్చారని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా కొనియాడారు. ఈ సందర్భంగా శనివారం టీడీపీ జిల్లా కార్యాలయంలో చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, కృతజ్ఞతలు తెలియచేశారు. అనంతరం సాయిబాబా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడి చొరవతో దివ్యాంగులకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించే దిశగా చారిత్రక అడుగు పడిందని అన్నారు. తెలంగాణ ప్ర భుత్వం కూడా దివ్యాంగుల జీవితాలలో మార్పులు తీసుకురావాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో మాదిరిగా తెలంగాణలో కూడా దివ్యాంగులకు 4వేల నుంచి 6వేలకు పెన్షన్ పెంచాలని, ఉచిత ప్ర యాణ సౌకర్యం కల్పించాలని, స్వయం ఉపాధికోసం ఋణాలు మంజూరు చేయాలని, బ్యాక్‌లాక్ పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్, కిరన్, భానుప్రకాష్, సుదర్శన్‌రెడ్డి, దివ్యాంగుల సమాజం నాయకులు భాగ్యమ్మ, రంగమ్మ, ధనలక్ష్మి, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప రచయిత్రి అత్తలూరి విజయ లక్ష్మి



**చిక్కడపల్లి డిసెంబర్ 6 ప్రభాతవార్త :** వంశీ ఆర్ట్ థియేటర్స్, మరియు లేఖిని రచయిత్రుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత్రి అత్త లూరి విజయలక్ష్మి, సాహితీ స్వర్ణోత్సవం శనివా రం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా విజయలక్ష్మి రచించిన కథలు, నాటకాలు, నవలల పైన సదస్సు నిర్వహించారు. లేఖిని కార్యదర్శి నళిని ఎర్ర స్వాగతం పలకగా ఈ సదస్సుని శిరోమణి డాక్టర్ వంశీరామరాజు ప్రారంభో పన్యాసంతో మొదలైంది. ఈ సభలో ప్రముఖ పాత్రికేయులు జగన్నాధ శర్మ, డాక్టర్ టి . గౌరీశంకర్, డాక్టర్ నాగసూరి వేణుగోపా ల్, శీలా సుభద్రాదేవి, డాక్టర్ ఆలూరి విజయలక్ష్మి అతిథులుగా పా ల్గొని రచయిత్రి అత్తలూరి విజయలక్ష్మి కథలు, నవలలు, రేడియో, టివి నాటకాలు ఎంతో అద్భుతంగా రాసారని, వివిధ సాహితీ ప్రక్రి యల్లో ఆమె అందెవేసిన చేయి అని ప్రశంసించారు.సీనియర్ రచయి త్రులు జి.ఎ స్. లక్ష్మి , వడ్లమాని బాలామూర్తికి ఆత్మీయ సత్కారం చేసారు. అనంతరం సి.హెచ్. మహేంద్ర బాబు, శ్రీ సైదారెడ్డి బృందం సినీగీతాలు ఆలపించారు. అత్తలూరి విజయలక్ష్మి రచించి, శ్రీజ సాదినేని దర్శకత్వం వహించిన మహారాణి అనే హాస్య నాటిక లేఖిని సభ్యులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రంగస్థల నటుడు, దర్శకుడు లేఖిని సభ్యులు వంశీ సంస్థ సభ్యులు పాల్గొని రచయిత్రిని ఘనంగా సత్కరించారు. వంశీ ఆర్ట్ థియేటర్ అత్తలూరి విజయలక్ష్మి,బిరుదు ప్రదానం చేసారు. ఈ సందర్భంగా అత్తలూరి విజయలక్ష్మి తన మాతృమూర్తి అత్తలూరి అనసూయ స్మారక పుర స్కారం ప్రముఖ రంగస్థల నటి బి.హెచ్ కళ్యాణికి , కామకోటి రాఘ వరావు స్మారక పురస్కారం ప్రముఖ పౌరాణిక నటుడు మల్లాది రమ ణ కు అందచేసారు. సరసిజ థియేటర్ ఫర్ విమెన్ ఆధ్వర్యంలో అత్తలూరి విజయలక్ష్మి రచించిన మహారాణి హాస్య నాటిక ప్రదర్శన అద్భు తంగా నిర్వహించారు.

### ఊపిరితిత్తుల్లో గుచ్చుకుపోయిన ఇనుప రాడ్లు... -అత్యవసర శస్త్రచికిత్సతో ప్రాణాలు కాపాడిన అమోర్ ఆస్పత్రి వైద్యులు

**కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

నగరంలో నిర్మాణంలో ఉన్న ఒక భవనం మూడో అంతస్తు నుంచి నవీన్ కుమార్ (42)అనే ఓ భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదవశాత్తు పడిపోయాడు. అతడి ఊపిరితిత్తుల్లోకి ఇనుప రాడ్లు గుచ్చుకుపోయి, వాటికి రంధ్రం పడింది. ఆ కార్మికుడికి అమోర్ ఆస్పత్రి వైద్యులు అత్యవసర శస్త్రచికిత్స చేసి, అతడి ప్రాణాలు నిలబెట్టారు. ఈ కేసు సంక్లిష్టత గురించి అమోర్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్, ఆర్థో ఆంకాలజీ సర్జన్ డాక్టర్ కిశోర్ బి. రెడ్డి మాట్లాడుతూ మేం చికిత్స చేసిన వాటిలో ఇది అత్యంత సంక్లిష్టమైన, సమస్యాత్మకమైన ట్రామా కేసు అన్నారు. నవీన్‌కు తగిలిన గాయాలన్నీ ప్రాణాంతకమే ప్రతి నిమిషం చాలా విలువైనదనీ దాంతో మా అత్యవసర, సర్జికల్, ఎనస్థీషియా, క్రిటికల్ కేర్ బృందాల్లోని వైద్యులందరూ అద్భుతమైన సమన్వయంతో పనిచేసి అతడి ప్రాణాలు కాపాడారు అన్నారు. ప్రపంచస్థాయి ట్రామాకేర్ సదుపాయాలు, సరైన సమయానికి చికిత్స అందించామనడానికి అతడి ప్రాణాలు నిలబడమే నిదర్శనం అని పేర్కొన్నారు. ఇప్పుడతడు కోలుకుని సాధారణ జీవితం గడపడం మాకెంతో ఆనందాన్నిస్తోందని తెలిపారు. అతడికి చికిత్స చేసిన వైద్యబృందంలో శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ పూజిత, ఎమర్జెన్సీ బృందానికి చెందిన డాక్టర్ సందీప్, డాక్టర్ అశోక్, క్రిటికల్ కేర్ విభాగ నిపుణులు డాక్టర్ ప్రత్యూష, ఎనస్థీషియా నిపుణులు డాక్టర్ జగదీష్ కీలకంగావ్యవహరించారు.

## బుద్ధిజమే ప్రపంచశాంతికి శరణ్యం : పద్మశ్రీ కొలకలూరి ఇనాక్

**రవీంద్రభారతి, డిసెంబరు 6 ప్రభాతవార్త :** ప్రపంచశాంతికి బుద్ధిజమే శరణ్యమని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో గౌతమబుద్ధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్థ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ప్రముఖకవి బిక్కి కృష్ణ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొలకలూరి ఇనాక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇనాక్ కోగంటి ఉషారాణి రచించిన ఉషోదయ సాహితీ విరణాలు, కోగంటి శాంతిశ్రీ రచించిన నిశ్శబ్ద శాంతిగీతం పుస్తకాలను బి.ఎస్.రాములుతో కలిసి ఆవిష్కరించారు. బుద్ధుని సందేశాలను భావితరాలకు అందించమే తమ సంస్థ లక్ష్యమని వ్యవస్థాపక అధ్యక్షురాలు డా. ఉషారాణి పేర్కొన్నారు. బుద్ధుని సందేశాలు విశ్వవ్యాప్త ప్రజలను ఎంతగానో ప్రభావితం చేశాయని, ముఖ్యంగా బుద్ధం శరణమం గచ్ఛామి, ధర్మం చరణం గచ్ఛామి, సంఘం శరణం గచ్ఛామి అన్న మూడు సూత్రాలు ప్రపంచ మానవాళిని శాంతిమార్గంలో పయనింపజేస్తున్నాయని బి.ఎస్.రాములు అన్నారు. రచయిత్రుల కవితా సంకలనాల్లో అనేక సామాజిక అంశాలకు సంబంధించిన


కవితా సంకలనాలను ఆవిష్కరిస్తున్న కొలకలూరి ఇనాక్, బిఎస్.రాములు, బిక్కికృష్ణ, ఉషారాణి, శాంతిశ్రీ తదితర అతిథులు

కవితలున్నాయని డా. రాధాకుసుమ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డా. పి.విజయలక్ష్మి పండిట్, డా. వి.డి.రాజగోపాల్, డా. జెల్ది విద్యాధర్, యలవర్తి ధనలక్ష్మి, చీకోలు సుంద రయ్య తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వివిధరంగాల్లో విశేష సేవలందించిన ఎస్.రాజలింగం, ఆర్.రఘు, అంజనీకుమారి, జి.యశోద, డా. రాధాకుసుమ, బి.శివ, బుచ్చయ్య తదితర 15మందిని గౌతమ్‌బుద్ధ జ్ఞానరత్న పురస్కారాలతో ఘనంగా సన్మానించారు. సభకు ముందు డా. అరవ రవీంద్రబాబు నిర్వహణలో జరిగిన కవిగాయక సమ్మేళనం ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది.

## విద్యార్థులు ప్రగతి పథం వైపు పయనించాలి

**నిజాంపేట్, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** విద్యార్థులు విలువైన సమయాన్ని వృథా చేయకుండా సృజనాత్మకంగా ఆలోచిస్తూ ధైర్యోత్సాహాలతో ప్రగతి పథం వైపు పయనించాలనీ, ఇందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమిష్టి కృషి అవసరమని మేనేజింగ్ డైరెక్టర్, కమాండర్ యన్. కృపాకర్ రెడ్డి అన్నారు. శనివారం బాచుపల్లి కెన్నడీ హై ద గ్లోబల్ స్కూలులో 21వ వార్షికోత్సవ వేడుకలు (సమన్విత) ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేజర్ జనరల్ జి. శ్రీనివాస్ కమాండంట్, కాలేజ్ అఫ్ డిఫెన్స్ మేనేజ్మెంట్ విచ్చేశారు. ఇందులో కెన్నడీ గ్లోబల్ స్కూల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ బి. సుబ్బారెడ్డి, కెన్నడీ రెసిడెన్సియల్ స్కూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎమ్. సుబ్బారెడ్డి, కెన్నడీ రెసిడెన్సియల్ స్కూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ డా.డి. సుధాకర్ రావు, కెన్నడీ హై ద గ్లోబల్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్, కమాండర్ ఎన్. కృష్ణాకర్ రెడ్డి, కెన్నడీ హై ద గ్లోబల్ స్కూల్, ఎకడమిక్ డైరెక్టర్, సీనియర్ ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మీ మ్మ భట్‌లు జ్యోతి ప్రజ్వలన చేశారు. పాఠశాల ఎకడ మిక్ డైరెక్టర్, సీనియర్ ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మీ భట్ వార్షిక నివేదికను సమర్పించి, పాఠశాల నిర్వహణా పద్ధతులు వివరించారు. నిపుణులైన ఉపాధ్యాయ బృంద సహకారంతో అత్యుత్తమ ఫలితాలు సాధించామని, విద్యార్థులను ఉన్నతమైన వ్యక్తి



త్వంతో తీర్చిదిద్దడానికి, చదువుతో పాటు క్రీడలు, సాంకేతిక విద్య, నైతిక విలువలను ప్రోత్సహిస్తూ తల్లిదండ్రుల సహాయ సహకారాలతో కృషి చేస్తున్నామని తెలియపరచారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మేజర్ జనరల్ జి. శ్రీనివాసరావు ప్రసంగిస్తూ స్వయం క్రమశిక్షణ, నైతికత, సేవా భావతత్వం, దేశభక్తి అలవరచుకోవాలన్నారు ఒక సైనికుడిలో ఉండే ధైర్యం, ఒక శాస్త్రవేత్తలో ఉండే ఆలోచనా శక్తి, ఒక నాయకుడిలో ఉండే సామర్థం విద్యార్థులలో నిక్షిప్తమై ఉంటుందని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు శిక్షణలో ఆ నైపుణ్యాలను మెరుగుపరచుకొని దేశానికి వెన్నుముకలై, ప్రగతి పథంలో నడవాలని వివరిస్తూ విద్యార్థులలో స్ఫూరిని నింపారు. అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థినీ విద్యార్థులకు విలువైన బహుమతులు అందజేసి అబినందించారు. తరువాత సమన్వితి అనే అంశంతో సాగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ముగ్ధులను చేశాయి.

## అద్భుతంగా సోషల్ వీక్ సెలబ్రేషన్స్



శ్రీ చైతన్య పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థులు

**యాచారం,డిసెంబర్6, ప్రభాతవార్త**

ఇబ్రహీంపట్నం శ్రీచైతన్య స్కూల్ లో సోషల్ వీక్ సెలబ్రేషన్స్ వారం రోజులు పాటు అద్భుతంగా నిర్వహించారు. మొదటి రోజు ఫెస్టివల్స్ ఆఫ్ ఇండియన్ స్టేట్స్ నిర్వహించగా వివిధ రాష్ట్రాల సంస్కృతి సంప్రదాయాలును తెలియచేసే విధంగా వస్త్ర ధారణతో విద్యార్థులు అలరించారు.రెండవరోజు అడ్వెంచర్ ఫైయిర్ లో భాగంగా, శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశం సాధించిన ప్రగతిని ఉద్దేశించిన ఎన్నో మోడల్స్ ప్రదర్శన జరిగింది. మూడవరోజు ఇండియన్ కాన్ స్టిట్యూషన్ డ్రైవ్ కార్యక్రమంలో రాజ్యాంగ విశిష్టత తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. తదుపరి ఇంటర్నేషనల్ ఫ్లాగ్ డే లో ప్రపంచంలోని వివిధ దేశాల జెండాలను ప్రదర్శించారు. ఆఖరిరోజు గ్రాండ్ పేరెంట్స్ ఇన్ హార్మోనీ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తాత నానమ్మ , తాత అమ్మమ్మలను పిలిపించి, కుటుంబంలో వారి ప్రాధాన్యతను వివరిస్తూ ప్రస్తుతం సమాజంలో వారి బాధ్యతను అవసరాన్ని తెలియజేశారు. వారం రోజుల పాటు ఈ కార్యక్రమాలు విద్యార్థులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమం తెలంగాణ శ్రీచైతన్య స్కూల్స్ చైర్మన్ శ్రీ యం. శ్రీదర్, డైరెక్టర్ శ్రీమతి యం. శ్రీవిద్య, ఎజియం శ్రీ పి.వేకట్ గౌడ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ విద్యార్థుల మానసిక పరిపక్వతకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రావణి, ప్రైమరీ ఇంఛార్జిలు ఎం.సురేఖ, పి.సుధారాణి, ప్రోగ్రాం ఇంఛార్జి శ్రీమతి కె. కల్పన తదితరులు పాల్గొన్నారు.

## విత్తన చట్టంపై అభిప్రాయాలు ఈమెయిల్ పంపాలి

**-ఉపకులపతి అల్దాస్ జానయ్య పిలుపు**

**అత్తాపూర్ డిసెంబర్ 6,ప్రభాతవార్త :**

ఈనేల 11వ తేదీలోపు తెలుగు రాష్ట్రాల నుంచి వన్ మిలియన్ రైతులు తమ అభిప్రాయాలను విత్తన చట్టంపై కేంద్రానికి తెలియజేస్తూ ఈమెయిల్ పంపాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని కమ్యూనిటీ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో వారు మాట్లాడు తూ.... రైతుల ప్రయోజనాల కాపాడేందుకు అన్ని వర్గాల వారు తమ అభి ప్రాయాలు పంచుకోవడం వల్ల వచ్చే 50 ఏళ్లపాటు జరిగే నష్టాన్ని నివారించవచ్చని ఆయన అన్నారు. విత్తన చట్టం 2025 ముసాయిదాపై విశ్వవిద్యాలయం సూచించిన 13 సవరణ లను కేంద్రానికి పంపినట్లు ఆయన తెలిపారు ఈ సవరణలకు సంబం ధించిన తెలుగు, ఇంగ్లీష్ ప్రతులను పంపినట్లు తెలిపారు.

### వ్యవసాయ వర్సిటీలో అంబేద్కర్‌కు నివాళి



**అత్తాపూర్ డిసెంబర్ 6,ప్రభాతవార్త :**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలో మహాపరినిర్వాణ్ దివస్ ని నిర్వహించారు. భారతరత్న,భారత రాజ్యాంగానికి ప్రాణం పోసిన మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్ర పటానికి వర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్,విశ్వ విద్యాలయ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది కూడా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కి ఘనంగా నివాళులు అర్పించారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి




**అత్తాపూర్ డిసెంబర్ 6,ప్రభాతవార్త :**

బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయడమే నిజమైన నివాళి అన్ని పలువురు నేతలు పేర్కొన్నారు.డా“బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్థాలో మహనీయుల జయంతుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,కార్పొరే టర్లు తోకల శ్రీనివాస్ రెడ్డి,అర్చన జయప్రకాశ్, వివిధ పార్టీల నాయకులుకోలన్ సుభాష్ రెడ్డి,కోరని దయానంద్,పోరెడ్డి ధర్మారెడ్డి,ఎస్.వెంకటేష్, ఎ.సి.పి శ్రీనివాస్ సార్, రామేశ్వర్,వై.శ్రీధర్,పోనమోని మల్లేష్ యాదవ్, మాగంటి శివ,బాబురావు,అకేం రఘు యాదవ్,రాజేష్ యాదవ్, రమేష్ ముదిరాజ్, రాము యాదవ్,సరిత మహేష్, అరు ణరెడ్డి, చిరంజీవి,ఇ.ప్రవీణ్,నాగని ప్రకాష్,విష్ణుమూర్తి, కోలమీది యాదయ్య,మజ్జిగ శ్రీనివాస్ యాదవ్,నయీమ్,నజీర్,రమేష్ గౌడ్, తదితర నాయకులకు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.దేశానికి అంబేద్కర్ బాబా సాహెబ్ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం,వ్యవస్థాపక అధ్యక్షు లు పోయిల జీవన్ దాస్,ఎమ్మార్పిఎస్ జాతీయ నాయకులు వనం నర్సింహా మాదిగ,డా“శ్రీరాములు, కనకమామిడి జంగయ్య, దేశపాగ భూపాల్,పంభాల జనార్దన్,దాసరి రమేష్, మంగలారం శ్రీనివాస్,గొడుగు సంజీవ, ఎడ్లకాడి చంద్ర శేఖర్,మాజీ అధ్యక్షులు టి.ఆర్. శ్రీరాములు,పలుగుచెరువు మహేష్, పంభాల రాజేష్,మంత్రి చంద్ర శేకర్, చితారి,పోయిల మోహన్ రావు,పోతురాజు యాద య్య,పచ్చ శ్రీనివాస్, పచ్చ నర్సింగ్ రావు,పత్యారా నర్సింహా,నవీన్,మహేష్,గుమ్మడి కుమార్,దేవదాస్,చెన్నయ్య,అనుముల జాన్ పాల్,కమల్,విశాల్,ఎ. బాబురావు, గోల్కొండ యాదయ్య,క్రాంతి, సికెందర్, ప్రసాద్,తదితరులు ఉన్నారు.

**IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE – CUM - VI ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS: MEDCHAL MALKAJGIRI DISTRICT: AT L.B.NAGAR**
**O.S. NO. 1324 OF 2025**

Between:-
01. Smt. FATIMA BEGUM, W/o. Late. Mohammed Khasim, aged about 62 years, Occ:- Household, resident of H.No. 3-2-63/2/53/1, Road No. 8, Mallapur, Bhavani Nagar, Mallapur, Medchal- Malkajgiri district. (Aadhaar No. 6950 5815 7022)
02. Smt. Mohammed Nazima Begum, W/o. Mohammed Khaja Moinuddin, D/o.Late. Mohammed khasim, aged about 48 years, Occ:- Household, resident of H.No. 1-5-543/1, Ameer Nagar, Karimnagar. (Aadhaar No. 2816 1832 7570)
03. Mr. OHD ZAHEERUDDIN, S/o. Late. Mohammed Khasim, aged about 41 years, Occ:- Business, resident of H.No. 3-2- 63/2/53/1, Road No. 8, Mallapur, Bhavani Nagar, Mallapur, Medchal-Malkajgiri district. (Aadhaar No. 5287 6714 9822)
04. Mr. MOHAMMED MUNNER UDDIN, S/o. Late. Mohammed Khasim, aged about 38 years, Occ:- Business, resident of H.No. 3- 2-63/2/53/1, Road No. 8, Mallapur, Bhavani Nagar, Mallapur, Medchal-Malkajgiri district. (Aadhaar No. 3971 1350 0568)
... **Plaintiffs No. 1 to 4**

**AND**

01.The Mandal Revenue Officer, Uppal Mandal, Uppal, Medchal-Malkajgiri District. 500 039
**02. All Concerned**
... **Defendants**

**NOTICE**

The above named Plaintiffs No. 1 to 4 have filed the above O.S. seeking to declare the Plaintiffs No. 1 to 4 as the legal heirs of Late. Mohammed Khasim, S/o. Habeebuddin, who died on 30.11.2023 for the suit schedule property.

**SUIT SCHEDULE PROPERTY:**

All that part and parcel of Open Plot bearing No. 53, (New H.No. 3-2-63/2/53/1), admeasuring an extent of 100 Sq. yards or equivalent to 83.6 Sq. meters, in survey Nos. 147, situated at Block No.2, Bhavani Nagar, K.L.Reddy Nagar Road, Mallapur Village, Uppal Mandal, Kapra Municipality, Ranga Reddy District, (now Medchal Malkajgiri District), with in the Registration Sub-District, KAPRA and bounded by: **NORTH:** 30' Wide Road. **SOUTH:** Plot No. 59. **East :** Plot No. 53 Eastern Part. **West** : Plot No. 54.

The said O.S. stands posted on 23.12.2025 at 10.30 A.M. If anybody have got any objection for grant of the above relief in favour of the said Plaintiffs No. 1 to 4 they may file their objections before the under signed on the said date. Otherwise the matter will be heard and decided as per the law.

**// BY ORDER OF THE COURT //**

**ABDUL SAMAD**
Advocate
Office: 11-3-354/6, Shabazguda, Srinivasnagar Colony, Secunderabad - 061.
**Ph: 9000034007**

## పకడ్బందీగా ఎన్నికల ఏర్పాట్లు చేయాలి



**మాడ్గుల, డిసెంబర్6, ప్రభాతవార్త:** స్థానిక పంచాయితీ ఎన్నికలు పకడ్బందీ ఏర్పాటు చేయాలని ఇబ్రహీంపట్నం ఆర్డిఓ హనంతరెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న ఎన్నికల సామాగ్రిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని 34 గ్రామ పంచాయితీలలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వినయ్ సాగర్, ఎంపీడీవో విజయలక్ష్మి, నాయబ్ తహశీల్దార్ ప్రదీప్ సిబ్బంది పాల్గొన్నారు.
ఫోటోరైటప్:-ఎన్నికల సమాగ్రిని పరిశీలిస్తున్న ఆర్డిఓ హనంతరెడ్డి

## ప్లాస్టిక్ సంచుల్లో తీసుకురావద్దు

**జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి**

వికారాబాద్, డిసెంబర్ 6, ప్రభాతవార్తః కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వారి నిబంధనల ప్రకారంగా రైతులు పత్తి పంటను ప్లాస్టిక్ సంచులలో కాకుండా విడిగా వాహనాల్లో పత్తి కొ ంగోలు కేంద్రాలలో అమ్మడానికి తీసుకురావాలని జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పత్తిని ప్లాస్టిక్ సంచులలో తీసుకురావడం వలన పత్తి నాణ్యత తగ్గుతుందని, కనీస మద్దతు ధర రాడానికి అవకాశం లేకుండా పోతుందని పేర్కొన్నారు. ౧తుతు ఈ విషయాన్నిగమనించి పత్తిని ప్లాస్టిక్ సంచులలో కాకుండా విడిగా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మంచి మద్దతు ధరను పొందాలని ఆయన తెలిపారు.

## వాహనం ఢీకొని మహిళ మృతి



**దౌల్తాబాద్, డిసెంబర్6, ప్రభాతవార్త:** గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ మహిళ మృతిచెందిన సంఘటన వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలోని అంతారంగ్రామ శివారులో శనివారంరోజు చోటుచేసుకుంది. దౌల్తాబాద్ ఎస్సై బి.రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అంతారం గ్రామానికి చెందిన నీళ్లపల్లి పెద్ద లక్ష్మప్ప మొదటి భార్య నీళ్లపల్లి మొగులమ్మ(45) శనివారంరోజు ఉదయం సుమారు 8 గంటల సమయంలో పొలానికి వెళ్తుండగా అంతారం గ్రామశివారులో బీజాపూర్ హైవే రోడ్డుకు పోయే మార్గంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని అన్నారు. మృతురాలి భర్త నీళ్లపల్లి పెద్ద లక్ష్మప్ప ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పూడూరుమండలంలో 32 పదవులకు 150 నామినేషన్లు

**పూడూరు, డిసెంబరు 6, ప్రభాతవార్త :**

పూడూరు మండలంలో 32 గ్రామ పంచాయతీలు ఉండగా, పంచాయతీ ఎన్నికల్లో పోటీచేసేందుకు 150మంది సర్పచ్ పదవికి, 721మంది వార్డు సభ్యులుగా పోటీ చేసేందుకు నామినేషన్లు వేసినట్లు ఎంపిఓ సుందర్ శనివారం నామినేషన్ల పరిశీలన అనంతరం ఒక ప్రకటనలో తెలిపారు. కంకల్‌లో సర్పంచ్ పదవికి 7, వార్డు సభ్యులకు 34మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు వివరించారు, పూడుగుర్తిలో సర్పంచ్‌కు 5, వార్డు సభులకు 17, చింతల్‌పల్లి సర్పంచ్‌కు 7, వార్డు సభ్యులకు 17, పెద్ద ఉమ్మెంతాల్ సర్పంచ్ పదవికి 7, వార్డు సభ్యులకు 26 నామినేషన్లు వచ్చినట్లు తెలిపారు. చెన్‌గోముల్ సర్పంచ్ పదవికి 8, వార్డు సభ్యులకు 46, తిమ్మాపూర్ సర్పంచ్ పదవికి 3, వార్డు సభ్యులకు 16, కడ్మూరు సర్పంచ్‌కు 5, వార్డు సభ్యులకు 22, మిట్టకంకల్ సర్పచ్‌కు 3, వార్డు సభ్యులకు 23 నామినేషన్లు వచ్చినట్లు వివరించారు. మేడిపల్లి కలాన్ సర్పంచ్‌కు 4, వార్డు సభ్యులకు 25, మేడికొండ సర్పంచ్‌కు2, వార్డు సభ్యులకు 16, కుత్బుల్లాపూర్ సర్పంచ్‌కు 6, వార్డు సభ్యులకు 16 నామినేషన్లు వచ్చాయన్నారు. అంగడి చిట్టపల్లి సర్పంచ్‌కు 3, వార్డు సభ్యులకు 29, కండ్లపల్లి సర్పంచ్‌కు 4, వార్డు సభ్యులకు 30, రేగడి మామిడిపల్లి సర్పంచ్‌కు 3, వార్డు సభ్యులకు 17, మన్నెగూడ సర్పంచ్‌కు 3, వార్డు సభ్యులకు 23, గొంగుపల్లి సర్పంచ్‌కు6, వార్డు సభ్యులకు 26, మీర్జాపూర్ సర్పంచ్‌కు 8, వార్డు సభ్యులకు 33, ఎన్కెపల్లి సర్పంచ్‌కు 5, వార్డు సభ్యులకు 28 నామినేషన్లు వచ్చాయని తెలిపారు. పూడూరు సర్పంచ్‌కు 7, వార్డు సభ్యులకు 56, కొత్తపల్లి సర్పంచ్‌కు 1, వార్డు సభ్యులకు 8, బాకాపూర్ సర్పంచ్‌కు 4, వార్డు సభ్యులకు 12, చీలాపూర్ సర్పంచ్‌కు 3, వార్డు సభ్యులకు 16, సోమన్‌గుర్తి సర్పంచ్‌కు 4, వార్డు సభ్యులకు 21, రాకంచెర్ల సర్పంచ్‌కు 5, వార్డు సభ్యులకు 17, తిర్మలాపూర్ సర్పంచ్‌కు 4, వార్డు సభ్యులకు 16 నామినేషన్లు దాఖలయ్యాయన్నారు. కెరవెల్లి సర్పంచ్‌కు 9, వార్డు సభ్యులకు 13, సిరిగాయపల్లి సర్పంచ్‌కు 4, వార్డు సభ్యులకు 15, దేవనోనిగూడ సర్పంచ్‌కు 3వార్డు సభ్యులకు 18, మంచన్‌పల్లి సర్పంచ్‌కు 8, వార్డు సభ్యులకు 30, గట్టుపల్లి సర్పంచ్‌కు 4, వార్డు సభ్యులకు 19, నిజాంపేట్ మేడిపల్లి సర్పంచ్‌కు 3, వార్డు సభ్యులకు 20, తుర్క ఎన్కెపల్లి సర్పంచ్‌కు 2, వార్డు సభ్యులకు 16 నామినేషన్లు వచ్చినట్లు వివరించారు.

## రాజీవ్ గృహకల్ప కాలనీలో అంబేద్కర్ 69 వ వర్ధంతి



**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 6, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ రాజీవ్ గృహకల్ప కాలనీలో డాక్టర్ బీఆర్. అంబేద్కర్ 69 వ వర్ధంతి వేడుకలు శనివారం జరిగాయి. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు చింతల యాదయ్య, సబిత మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామిక హక్కుల కొరకు అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో సీపీఎం సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కుల పరిరక్షణకు సీపీఎం పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సభ్యురాలు కె. అలివేలు, చల్లగొండ అరుణ, బి. సునీత, ఐలమ్మ, బూమయ్య, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్, అబ్జర్వర్ ఆధ్వర్యంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



ర్యాండమైజేషన్ కార్యక్రమంలో కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎన్నికల పరిశీలకులు షేక్ యాస్మిన్ భాష

**వికారాబాద్, డిసెంబర్6, ప్రభాతవార్తః**
జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా శనివారం పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్‌జైన్, జనరల్ అబ్జర్వర్ షేక్‌యాస్మిన్ బాషసమక్షంలో నిర్వ హించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఎన్నికల సంఘం నిబంధనలు అ నుసరిస్తూ ర్యాండ మైజేషన్ నిర్వహించారు. ఈ ప్రక్రియ ను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. రెండవ విడత 7 మండలాలకు సంబంది ంచి 175 గ్రామా పంచాయతీలకు ఒక్కొమండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు 1823, ఓ.పీ.ఓ 2249లుర్యాండమైజేషన్‌ద్వారా కేటాయించారు. ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధులకోసం ఎంపిక చేశారు.
మొదటి విడత పోలింగ్ కోసం మైక్రో అబ్జర్వర్లను ర్యాండమైజేషన్ ద్వార మండలాలకు కేటాయించారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో ట్రైని కలెక్టర్ హర్ష్ చౌదరి, డీఆర్ఓమంగిలాల్, డీపీఓ జయసుధ, డీఆర్‌డీఓ శ్రీనివాస్, నోడల్ అధికారి మాధవరెడ్డి, డీఈఓ రేణుకా దేవి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

### .అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్ ..జరిగిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు

**శామీర్‌పేట, డిసెంబరు 6, ప్రభాతవార్త:**



భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్ పేర్కొన్నారు. శనివారం శామీర్‌పేట మండలం అలియాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమాన్ని పలువురు నాయకులు నిర్వహించారు. అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్‌తో పాటు ఆ గ్రామ మాజీ సర్పంచు కె.కృష్ణారెడ్డి, మేడ్చల్ ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్ మాట్లాడుతూ సమసమాజ నిర్మాణం కోసం దేశ పాలనా సౌలభ్యం కోసం రాజ్యాంగాన్ని అందించిన మహనీయులు అంబేద్కర్ అని అన్నారు. అట్టడుగు, పేద బడుగు, బలహీనవర్గాల శ్రేయస్సు కోసం రిజర్వేషన్లు కల్పించిన మహానాయకులు అని అన్నారు. ప్రజలకు రాజ్యాంగం ద్వారా హక్కులను కల్పించిన మహనీయులు అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాల్సి న అవసరం ఉందని అధ్యక్షులు తుంకి రమేశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మున్సిపల్ శానిటేషన్ అధికారి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు మేడి మల్లేశ్, పలు పార్టీల నాయకులు బొమ్మెర్ల నాగరాజు, జె. బన్సీ లాల్, ఊరడి వెంకటేశ, వై. ఎల్లయ్య, ఎం. కిష్టప్ప, బి.శ్రీకర్‌రెడ్డి, ఎం.వీరారెడ్డి, టి.స్వామి, బి.పోచయ్య, కె.వినోద్, ఎం.నవీన్, ఎల్.శ్రీకాంత్, రాజశేఖర్‌రెడ్డి, కె.లింగం, కె.శ్రీనివాస్, బి.శ్రీకాంత్, ఎన్.బాలేశ్, జి.యాదగిరి, ఎన్.భాను, పాల్గొన్నారు.

**..దళితసేన ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం**

.శామీర్‌పేట మండల కార్యాలయం వద్ద ..దళితసేన ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిను పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి పలువురు దళితసేన నాయకులు, పలు పార్టీల నాయకులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల దళితసేనఅధ్యక్షులువి.మురళి ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం జరిగింది. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల అధ్యక్షులు వి.మురళి కోరారు. ఆయనతో పాటు దళితసేన సీనియర్ నాయకులు తుంకి మల్లేశ్, మండల ప్రధాన కార్యదర్శి నీరుడి బాలేశ్, ఉపాధ్యక్షులు బోయిని రాజు, ఊరడి వెంకటేశ, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస్, దళితసేన మండల నాయకులు బొమ్మెర్ల నాగరాజు, మేడి మల్లేశ్, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్, మేడ్చల్ ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, మాజీ సర్పంచు కె.కృష్ణారెడ్డి, నాయకులు రాఘవరెడ్డి, కె.విష్ణు, ఎ.బాబు, బి.వెంకటేశ, బి.రాజు, బి.బాబు, బి.కన్నయ్య, పాల్గొన్నారు.

..తూంకుంట మున్సిపాల్టీలో..తూంకుంట మున్సిపల్ పరిధిలోని తూంకుంట, దేవరయాంజాల్, పోతాయిపల్లి గ్రామాల్లో డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. జిల్లా ఆర్టీఏ మెంబర్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి ఆయనతో పాటు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు గొప్పవని ఆయన ఆశయ సాదనకు ముందుకు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్‌ఎస్.మధుసూదన్‌రెడ్డి, నాయకులు వి.మురళిగౌడ్, జి.హరికృష్ణ, పి.ధర్మారెడ్డి, ఎస్.వేణుగోపాల్‌రెడ్డి, టిఆర్ రవీందర్‌గౌడ్, బల్వంతరెడ్డి, ఎన్.మధుసూదన్‌రెడ్డి, పి.నర్సింహ్మారెడ్డి, ప్రదీప్‌కుమార్, కె.వెంకటేశ, పలువురు నాయకులు పాల్గొన్నారు. మూడుచింతలపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాల వద్ద వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. శనివారం మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలోని ఉద్దెమర్రి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేశ పాల్గొని పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయనతో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, పలుపార్టీల నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులు

**మోమిన్‌పేట్. డిసెంబర్ 6. ప్రభాతవార్తః**
మోమిన్ పేట్ మండలం, ఎన్కతల గ్రామంలో నలుగురు సర్పంచ్ అభ్యర్థులు కలిసిబుద్ధవిజ్ఞాన కేంద్రం వ్యవస్థాపకులు బి.నర్సింలు, యువజన సంఘం నాయకులతో కలిసి అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి, అంబేద్కర్ కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు చిరస్మరణీయమని అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ లు శ్రీరాములు, మల్లేశం, అనంతయ్య యువజన సంఘాల నాయకులు తదితరులు

## సామాజిక వర్గాలకు రాజ్యాధికారం అంబేడ్కర్ పుణ్యమే

కొడంగల్ రూరల్, డిసెంబరు 6 (ప్రభాతవార్త)ః ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ బద్ధంగా సామాజిక వర్గాలకు రాజ్యాధికారం దక్కడం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ పుణ్యమేనని అంబేద్కర్ ప్రజా సంఘాల నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు అన్నారు. శనివారంకొడంగల్‌లోఅంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలకు రాజ్యాంగంలో సమానంగా హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రమాబాయికమిటీఅధ్యక్షురాలుమల్లమ్మ, శాంతమ్మ, భారతి, శోభ, శిరీష, అంజమ్మ, లక్ష్మి, అమృతమ్మ, నిర్మల, కృష్ణవేణి, బాలమ్మ, పద్మ, నర్సమ్మ, అంజమ్మ, అంబేద్కర్ సంఘం నాయకులు అంజన్న, జగన్‌మోహన్, వెంకటయ్య, అశోక్ పాల్గొన్నారు.

# రాజీవ్‌రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

**లారీ అతివేగం..ట్రాక్టర్ తుక్కు తుక్కు..**
**.. ట్రాక్టర్ డ్రైవర్ మృతి..మరొకరికి తీవ్రగాయాలు**
**...రోడ్డు ప్రమాదంతో రాజీవ్‌రహదారిన సుమారు గంటపాటు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్**



రాజీవ్‌రహదారిన రోడ్డు ప్రమాద సంఘటనతో సిఐ శ్రీనాథ్, ట్రాఫిక్ ఎస్ఐ తెలుసుకుని రోడ్డు క్లియర్ కోసం మాట్లాడుతున్న దృశ్యం

**శామీర్‌పేట, డిసెంబరు 6, ప్రభాతవార్త**
అలియాబాద్ చౌరస్తా సమీపంలో రాజీవ్‌రహదారిన ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ అతివేగంగా వస్తూ ముందుగా వెళుతున్న ట్రాక్టర్‌ను ఢీకొనటంతో ఆ ట్రాక్టర్ తుక్కు, తుక్కు రెండు ముక్కలుగా కావటంతో పాటు ఆ ట్రాక్టర్ నడుపుతున్న కూడ డ్రైవర్ మృతిచెందారు. శనివారం సాయంత్రం 4.20గంటల సమయంలో శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా సమీపంలో రాజీవ్‌రహదారిన ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ రోడ్డు ప్రమాద సంఘటనతో రాజీవ్‌రహదారిన భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ అయి అలియాబాద్ చౌరస్తానుంచి శామీర్‌పేట ఔటర్ రింగురోడ్డు వరకు ట్రాఫిక్ జామ్ అయింది. అయితే లారీని డ్రైవర్ అతివేగంతో నడుపుతూ ముందుగా వెళుతున్న ట్రాక్టర్‌ను ఢీకొనటంతో ఆ ట్రాక్టర్ ముక్కలుగా వేరువేరుగా దెబ్బతిన్నది, లారీ సైతం కొంత భాగం దెబ్బతిన్నది. ఈ రోడ్డు ప్రమాద సంఘటన వాహనదారులును, స్థానికులను అందరిని కలవరపర్చింది. సుమారు గంట పాటు రాజీవ్‌రహదారిన వాహనాల రాకపోకలు స్థంభించాయి. ప్రమాద సంఘటనతో దెబ్బతిన్నఆట్రాక్టర్‌ను, లారీని రాజీవ్‌రహదారి నుంచి పక్కకు తప్పించటానికి క్రేన్‌ను శామీర్‌పేట సిఐ శ్రీనాథ్ రప్పించి వాటిని పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. శామీర్‌పేట పోలీసుల, స్థానికుల కథనం ప్రకారం హైదరాబాద్ నుంచి శామీర్‌పేట రాజీవ్‌రహదారి మీదుగా కరీంనగర్ వైపునకు అలియాబాద్ చౌరస్తా సమీపంలో లారీని డ్రైవర్ అతివేగంగా నడుపుతూ వెళుతూ అదే రూట్‌లో ముందుగా వెళుతున్న ట్రాక్టర్‌ను ఆ లారీ ఢీకొన్నట్లు పోలీసులు తెలిపారు. దీంతో అలియాబాద్‌లో నివాసం ఉంటున్న ట్రాక్టర్ డ్రైవర్‌ఆకాశ్ ఉత్తమ్ సోన్ కాంబ్లే (31) అక్కడే మృతిచెందినట్లు, ఆట్రాక్టర్‌పై ఉన్న మరో వ్యక్తి జగదేవ్‌కు తీవ్రగాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు. తీవ్ర గాయాలకు గురైన వ్యక్తి జగదేవ్‌ను సమీపంలోని ఆర్‌విఎం హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తరలించినట్లు పోలీసులు తెలిపారు. శామీర్‌పేట సిఐ శ్రీనాథ్, ట్రాఫిక్ ఎస్ఐ నవీన్‌రెడ్డి, ఎస్ఐ శశిధర్‌రెడ్డి, పలువురు ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొని రోడ్డును క్లియర్ చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హాస్పిటల్ మార్చ్యురికి పోలీసులు తరలించారు. ఈ రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వ్యక్తి తమ్ముని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ రోడ్డు ప్రమాద సంఘటన అందరి కలతకు గురిచేసింది. లారీ అతివేగం ప్రమాద సంఘటనరాజీవ్‌రహదారినవెళుతున్నవారినిఅందరిని భయభ్రాంతులకు గురిచేసింది. రాజీవ్‌రహదారిన సంఘటన స్థలంవద్ద వాహనదారులతో, స్థానికులతో సంఘటన స్థలం వద్ద జనాలతో నిండిపోయింది. శామీర్‌పేటపోలీసులుఈ కేసును విచారణ చేపట్టి దర్యాప్తు చేస్తున్నారు.

## కొత్తపల్లి గ్రామపంచాయతీ ఏకగ్రీవం



దీపికా పాపిరెడ్డి పూడూరు క్లస్టర్‌లో నామినేషన్ దాఖలు చేసిన దృశ్యం

**పూడూరు, డిసెంబరు6, ప్రభాతవార్త :** వికారాబాద్‌జిల్లా పరిగి నియోజకవర్గం పరిధిలోని పూడూరు మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ ఏకగ్రీవం అయినట్లు తెలిసింది. విశ్వాసనీయ సమాచారం ప్రకారం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులతోపాటు గ్రామస్తులు అందరు పార్టీలకు అతీతంగా సమావేశమై మూకుమ్మడిగా చర్చించుకొని సర్పంచ్ పదవితోపాటు, వార్డులను ఏకగ్రీవం చేయాలని తీర్మానించుకున్నారు. సర్పంచ్ పదవికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పట్లోళ్ల దీపిక పాపిరెడ్డినిఎంపికచేసి పూడూరు క్లస్టర్‌లో నామినేషన్ వేయించారు. అదేవిధంగా 8 వార్డులకుగాను ఒక్కోవార్డుకు ఒక్కోఇండిపెండెంట్ అభ్యర్థి చొప్పున నామినేషన్లు దాఖలు చేయించారు. అయితే నామినేషన్ల దాఖలుకు చివరిరోజు శుక్రవారం ముగియడంతో గడువులోపల పంచాయతీ సర్పంచ్ పదవితోపాటు, వార్డు సభ్యులకు పోటీచేసేందుకు గ్రామంనుండి ఇతరులు ఎవరుకూడా నామినేషన్లు వేయలేదు. దీంతో సర్పంచ్ పదవికి, వార్డు సభ్యులకు ఒకటి చొప్పున నామినేషన్లు ఉండడంతో గ్రామపంచాయతీ ఏకగ్రీవం అయినట్లు తెలిసింది. అయితే క్లస్టర్ రిటర్నింగ్ అధికారులు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

## ఎన్నికలు సజావుగా జరపండి!



**కొందుర్గు డిసెంబర్ 6 ప్రభాతవార్త :** ఎన్నికల సిబ్బంది అందరూ సమన్వయంతో విధులు నిర్వర్తించి గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా జరపాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ కె శ్రీనివాస్ కోరారు. శనివారం నాడు స్థానిక మండల పరిషత్ ఆవరణలో ప్రొసిడింగ్ ఆఫీసర్లకు జరుగుతున్న శిక్షణ శిబిరంలో ఆయన ఆకస్మికంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా అధికారులు, సిబ్బంది తారతమ్యం లేకుండా కలిసి మెలిసి విధులు నిర్వర్తించి ఎన్నికలు సజావుగా జర జరిగేలా అందరు సమిష్టి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల విధులు నిర్వహించేటప్పుడు ఎన్నికల సిబ్బంది ఓపిక సహనం ఎంతో అవసరం అన్నారు. వివాదాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ఎన్నికల ఫలితాలు వెల్లడించే సమయంలో ఏ అభ్యర్థివైపు మొగ్గు చూపకుండా నిజాయితీగా ఉండాలని ఆయన ఆదేశించారు. విజయోత్సవ ర్యాలీలకు సిబ్బంది దూరంగా ఉండాలని కోరారు. సర్పంచ్ ఫలితాలు అనంతరం ఉపసర్పంచ్ ఎన్నిక త్వరగా పూర్తయ్యేలా కృషి చేయాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి అనురాధ, ఎంఈఓ గాయత్రి దేవి, సూపరిండెంట్ గణేష్. పంచాయతీరాజ్ ఏఈ, తదితరులు పాల్గొన్నారు.
మండలంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలో నిర్వహించిన ప్రెసిడెంట్ అధికారుల శిక్షణ తరగతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామాల్లో ఎన్నికలు సజావుగానిర్వహించాలనిఆయనసూచించారు. ఓటర్లతోసమన్వయం పాటించాలన్నారు. ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు జాగ్రత్తగా నిర్వర్తించాలి : ఎంపిడిఓ

**కొందుర్గు డిసెంబర్ 6 ప్రభాతవార్త.** గ్రామపంచాయతీ ఎన్నికల రోజు విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని లక్ష్మీ అనురాధ కోరారు. శనివారముమండలపరిషత్ ఆవరణలో రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ప్రొసీడింగ్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమాన్నిఆమెప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలను సిబ్బంది మొత్తం సమన్వయంతో నిస్వార్ధంగా విధులు నిర్వహించి ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని ఆమె కోరారు. అనంతరం జిల్లానుండివచ్చినముఖ్యశిక్షకులు లక్ష్మీనారాయణ, ఆశీర్వాదం, బాలాజీలు ప్రొసీడింగు ఆఫీసర్లకు గ్రామపంచాయతీ ఎన్నికల నియమ నిబంధనలు ఎన్నికల నిర్వహణ విధానం తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాల గురించి క్షుణంగా శిక్షణ ఇచ్చారు. వివిధ మండలాల నుండి వచ్చిన సుమారు250మందిప్రొసీడింగ్ ఆఫీసర్లుశిక్షణకార్యక్రమంలోపాల్గొన్నారు. సూపరిండెంట్ గణపతి, మండల విద్యాధికారి గాయత్రీదేవి, పంచాయతీరాజ్ ఇంజనీర్ మధు ఏపీవో నర్సింగ్ రావు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు

## అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన నాయకులు



**వికారాబాద్, డిసెంబర్6, పభాతవార్తః** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం పట్టణంలోని పలువురు ముఖ్యనాయకులు అంబేద్కర్‌కు నివాళ్ళు అర్పించారు. వికారాబాద్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్నెపల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ కిషన్‌నాయక్, మహాజన్ సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్‌మాదిగ పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశం, డైరెక్టర్లు మిర్యానం సురేష్, రాజునాయక్, వట్టం నర్సిములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పెద్ది అంజయ్య, సీనియర్ నాయకులుపెండాల అనంతయ్య, మాజీ జెడ్పిటిసి ముత్తార్ షరీఫ్, పరశురాం నాయక్, మాజీ కౌన్సిలర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

**జడ్పీహెచ్ఎస్ లో ..**

**దుద్యాల్, డిసెంబరు 6, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయిని మాధవి తన భర్త సంజీవ్ కుమార్ జన్మదినం సందర్భంగా 70మంది 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ ల ు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ గౌడ్, ముకుంద్ రెడ్డి, రమేష్, సాలిబాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం..సస్పెన్షన్ వేటు

**పరిగి , డిసెంబర్ 6, ప్రభాతవార్త**
ఎన్నికల విధుల్లో నిరక్ష ్ల వహించినందుకు పరిగి సబ్ డివిజన్, ఇరిగేషన్ డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వి. క్రిష్ణా రెడ్డిని విధులనుండి సస్పెండ్ చేశారు.. గ్రామ పంచాయితీ ఎన్నికల విధులకు అనధికారికంగా గైర్హాజరు అయినందున, ఎలక్షన్ విధుల నిర్వహణలో నిరక్ష ్యం్ల వహించినందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయితీ అధికారి కృష్ణారెడ్డిని విధుల నుండి సస్పెండ్ చేశారు